వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 08 మే 2023


## కోదండరాముని సన్నిదిలో జాయింట్‌కలెక్టర్ గణేష్‌కుమార్


కోదండరామలయంలో జెసి గణేష్‌కుమార్

**ఒంటిమిట్ట, మే7, ప్రభాతవార్త:**

స్ధానిక కోదండరామాలయాన్ని ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రదాన అర్చకులు వీణరాఘవాచార్యులు జెసికి స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఆనంతరం జెసి స్వామివారిని దర్శిం చుకోని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తీర్ధ ప్రసాదాలస్వీకరించారు. ఆలయ చరిత్ర గురించి ఆర్చకులు వీణరాఘవాచార్యులు వివరిం చారు. ఆలయంలో శిల్ప సంపద ఆద్భుతంగా వుందని కోనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి,ఆలయ సూపరింటెండెంట్ వెంకటేశయ్య, సిబ్బంది రాజేంద్రనాయక్, నరసింహాలు తదితరులు పాల్గోన్నారు.

## వసతిగృహంలో మెరిసిన ఆణిముత్యం

### 584 మార్కులు సాధించిన బీసి హాస్టల్ విద్యార్థి



**బద్వేలు, మే 07 ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రభుత్వ బీ.సి. బాలుర వసతి గృహం నందు 2023 సంవత్సరానికి గాను 22 మంది 10వ తరగతి పరీక్షలు వ్రాయగా ఎస్.హరినాథ్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించగా, 8 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం జరిగింది. విద్యార్థులపై శ్రద్ధ చూపించి మంచి మార్కులు సాధించుటకు ప్రోత్సహించిన వార్డన్ నాగదాసరి ప్రసాద్‌కు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వార్డన్ నాగదాసరి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అధికారులు డి.బి.సి.డబ్ల్యు డా॥ వి.బ్రహ్మయ్య మరియు ఎ.బి.సి.డబ్ల్యు జ్యోతి వారి ఆదేశాల మేరకు విద్యార్థులను ప్రోత్సహించి దగ్గరుండి చదివించడం జరిగిందని, తద్వారా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. అధికారుల ఆదేశాల మేరకు మా బాధ్యతగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. వసతిగృహం జిల్లా ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### నందలూరులో 'కోటి రూపాయలు విలువ చేసే

# ప్రభుత్వ స్థలం కాజేసేందుకు ప్రయత్నాలు


జాతీయ రహదారిలో నందలూరు బస్టాండులో అక్రమార్కులు కన్నేసిన విలువైన స్థలం ఇదే

**రాజంపేట అర్బన్ మే 7 ప్రభాతవార్త**

కడప - రేణిగుంట 716 జాతీయ రహదారిలోని కోటి రూపాయలు పైబడి విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు ఇద్దరు నేతలు రంగం సిద్దం చేసినట్లు తెలిసింది. జాతీయ రహదారి పక్కనే ఉండడం, స్థలానికి పట్టా భూములు ఉండడంతో వాటిని అడ్డుపెట్టుకొని ఈ విలువైన స్థలం కాజేయాలని రంగం సిద్దం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. నాగిరెడ్డిపల్లె రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వేనంబరు 310/2 సర్వేనంబరులో 7 సెంట్ల విలువైన ప్రభుత్వ స్థలం ఉంది. రెవెన్యూ రికార్డుల్లో 7 సెంట్ల స్థలం పిడబ్ల్యుడిగా నమోదు అయి ఉంది. గత కొంతకాలంగా ఈ స్థలంపై అధికారపార్టీకి చెందిన మండలస్థాయి నేత ఒకరు కన్నేశారు. అధికారపార్టీకి చెందిన ఓ మైనార్టీ నేత ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో కనుగొని కాజేయడంలో సిద్దహస్తుడు కావడంతో చర్చించారు. ఇక్కడ సెంటు 15 లక్షల నుంచి 20 లక్షల ధర పలుకుతోంది. దీంతో దీనిని పక్కనే పట్టా భూమిని అడ్డుపెట్టుకొని కాజేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాన్ని భేరానికి కూడా పెట్టినట్లు సమాచారం. దీనిపై మండల కేంద్రంలో సర్వత్రంగా చర్చనీయాంశమైంది. ఇటీవలే నాగిరెడ్డిపల్లె రెవెన్యూ పొలంలో స్మశానానికి సమీపంలోనే ఉన్న స్థలాన్ని సరిహద్దులు కూడా లేకున్నా సబ్‌డివిజన్ చేయకున్నా కొనుగోలు చేయడం ఆ తర్వాత పక్కనే ఉన్న పట్టాదారులు సచివాలయ సిబ్బందిని నిలదీయడంతో బయట పడింది. తాజాగా నందలూరు బస్టాండులో ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యవహారంపై అధికారపార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని అధికార పార్టీలోని ఓ వర్గం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట

### గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి, మే 7 ప్రభాతవార్త :**

బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి మున్సిపాలిటీ లోని 24వ సచివాలయం, 33 వ వార్డులో మాసాపేట గొల్లపల్లె, రాజీవ్ స్వగృహాలలో గడప గడపకు మన ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటా శ్రీకాంత్ రెడ్డి పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది అందుతోందన్నారు. గొల్లపల్లె లో ఎర్రగండ్ల చిట్టెమ్మ తమకు వైఎస్ఆర్ చేయూత ద్వారా ఆర్థిక సహాయం అందిందని ఎంఎల్ఏ ఎదుట హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

**ఆదర్శ కాలనీగా రాజీవ్ స్వగృహ**

ఆదర్శ కాలనీగా రాజీవ్ స్వగృహను తీర్చిదిద్దుతామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాజీవ్ స్వగృహ (ఆనంద నిలయం) లో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డికి రాజీవ్ స్వగృహ వాసులు ఆత్మీయ, ప్రేమాభిమానాలుతో ఇంటింటా స్వాగతాలు పలికారు. త్రాగునీరు, పారిశుధ్యపు పనులు, రహదారి మరమ్మత్తులు పై శ్రీకాంత్ రెడ్డి చర్చించారు.రూ 7 కోట్లక్ నిదులుతో రాజీవ్ స్వగృహాలో అభివృద్ధి పనులు చేపడతామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కమీషనర్ గంగా ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ జ్యోష్ణ, నేలపాటి వెంకటేష్, ఆంజనేయులు, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, ఆసిఫ్ అలీఖాన్, కొలిమి ఛాన్ బాష, గౌస్ ఖాన్, జానం రవీంద్రా యాదవ్, అన్నా సలీం, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ,జి ఎం డి ఇమ్రాన్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెయిల్ అయినందుకు పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య



**పెండ్లిమర్రి, మే 7, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం మాచ నూరు గ్రామానికి చెందిన పొలతల అనూష అనే బాలిక శనివారం వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో తను ఫెయిల్ అయినందుకు మనస్తాపంతో చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ అమ్మాయి చౌటపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతూ ఉంది. దుర్ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం రోజు వారి పనులకు వెళ్లి వచ్చి తల్లిదండ్రులు ఆంజనేయులు, తల్లి శాంతకుమారి కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక ఆత్మహత్య గ్రామస్థులను కలచివేసింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజు సంఘటనా స్థలానికి వెళ్లి వారిని విచారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గని గలీజులో దాగిన ఖల్‌నాయక్ ఎవరు?

- చిరు ఉద్యోగులపై వేటుతో సరిపెట్టారా..! - వెలుగులోకి రాని అసలైన సూత్రదారులు
- సర్వత్రా అనుమానాలు.. లోపభూయిష్టంగా పర్యవేక్షణ
- పక్కదారికి మళ్లిన అక్రమ ముగ్గురాయిని రికవరీ చేసి నిజాలు నిగ్గు తేల్చాలి
- ప్రజా సంఘాల నాయకులు, కార్మికుల డిమాండ్



**ఓబులవారిపల్లె, మే 7, ప్రభాతవార్త:**

ప్రపంచానికే తలమానికంగా చెప్పబడే అతి విలువైన ఖనిజపు మూట మంగంపేట ముగ్గురాయికి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఏపీఎండీసీలో పర్యవేక్షణ డొల్లతనం బట్టబయలైంది. దీని పర్యవసానమే మేలైన ఖనిజ రవాణా ఎల్లలు దాటిపోయింది. దీనిని నివారించాల్సి న యంత్రాంగం విఫలమైంది. తరచూ పత్రికలలో ఖనిజ అక్రమ రవాణాపై వార్తా కథనాలు వెలువడడంతో సంస్థ అధికారులు విచారించారు. విచారణలో నిగ్గు తేల్చే నిజాలు ఆశ్చర్యకరమైన నివ్వెరపోయిన నిజాలు వెలువడినా పెద్ద తలలను వదిలేసి చిరుద్యోగుల బాధ్యతే అంటూ వారిపై వేటు వేసి చేతులు దులుపుకున్నారనే విమర్శలు లేకపోలేదు. వారి నిర్వాకానికి కర్త, కర్మ, క్రియలైన అసలు సూత్రదారులను ఇప్పటి వరకు బయటికి రాలేదు. సమగ్రంగా లోతైన విచారణ విజిలెన్స్ అధికారులతో చేపట్టాలని కార్మిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే దోచుకున్న వారికి దోచుకున్నంత అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం ఏపీఎండీసీలోని కొంత మంది ఉన్నత స్థాయి అధికారులు చేతివాటం ప్రదర్శించడం, నచ్చిన వవారికి ఆకుల్లో, కాని వారికి కంచాల్లో అన్న చందంగా ముగ్గురాయి వ్యాపారం 3 పువ్వులు, 6 కాయలుగా బినామీ కంపెనీల ద్వారా రాయి సరఫరా చేశారు. తెలిసింది గోరంత, తెలియంది కొండత అన్న రీతిలో లాభాపేక్షతో రాయిని సరఫరా చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

**గని గలీజులో వాయుపుత్రుడి చేతివాటం.. కోట్ల రూపాయల వ్యాపారంతో ఎదిగిన వైనం**

ఇటీవల జరిగిన అక్రమ రాయి రవాణా తరలింపులో గని గలీజులో ఓ వాయు పుత్రుడు చేతి వాటం ప్రదర్శించినట్లు విమర్శలున్నాయి. రూ.లక్షతో వ్యాపారం మొదలు పెట్టి నేడు ఎక్స్‌పోర్టర్లకు ధీటుగా వందల కోట్ల రూపాయల వ్యాపారాలు సాగించడం వెనక కొంత మంది బినామీ మిల్లర్ల హస్తం ఉన్నట్లు సమాచారం. ఏపీఎండీసీ పై స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి వరకు డీఓలు రాయి కొనుగోలు విషయంలో అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి లావాదేవీల కోసం కొందరితో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని వారికి ముడుపులు చెల్లించి పోలీసులను సైతం మచ్చిక చేసుకొని రాజకీయ పార్టీలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు పెట్టుకొని ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థిరపరచుకోవడంలో వెన్నతో పెట్టిన విద్య అని పలువురు మేధావులు, కార్మిక నాయకులు చర్చించుకుంటున్నారు. ఇటీవల పది మంది మిల్లర్ల బినామీల పేర్లతో డీఓలను కట్టించి రాయిని సరఫరా చేసుకొని భారీగా వ్యాపారం చేస్తున్నారని విమర్శలున్నాయి. కొందరు మిల్లర్లు అక్రమ రాయిని కె.ప్రభ ఐ, సీ, వై అనే ఎక్స్‌పోర్టర్ల కంపెనీ నుంచి తక్కువ గ్రావిటీ కలిగిన వేస్ట్ ముగ్గురాయి ఖనిజాన్ని కొనుగోలు చేసి ఆ రాయిని పౌడర్‌గా మార్చి ఎర్రమట్టిలా ఉండే పౌడర్‌ను ఓఎన్‌జీసీ ఎక్స్‌పోర్టు కంపెనీలకు సరఫరా చేస్తున్నట్లు విమర్శలున్నాయి. కొంత మంది బినామీ పేర్లతో డీఓలను పాస్ చేయించుకొని వ్యాపారం లావాదేవీలను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఏ అధికారికైనా తమ మాట వినేందుకు వారి లాభాపేక్ష కోసం ముడుపులు అప్పజెబుతున్నారని విశ్వసనీయ సమాచారం. ఏ గ్రేడ్ ఖనిజాన్ని బినామీల ద్వారా స్టాక్ పాయింట్‌లో నిల్వ చేసి తక్కువ రేట్లు ఉన్నప్పుడు వాటిని విక్రయించకుండా కొద్ది రోజులు నిల్వ చేసుకొని ధర పెరిగిన తరువాత రాయిని లోడింగ్ చేసి అధిక రేట్లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తోంది. కొన్ని ఎక్స్‌పోర్టర్లకు 7 మిల్లులకు పైగా అక్రమ రాయిని కొందరు ఉద్యోగులు స్వలాభనకు లోనై అధిక సంపాదనకు ఆశ పడి ముగ్గురాయిని తరలించినట్లు తెలుస్తోంది. అక్కడ జియాలజీ, బ్లాస్టింగ్, అకౌంట్, మైనింగ్, ఫోర్‌మెన్ తదితర ఉద్యోగులలో విధులు నిర్వహిస్తున్న ఇంటి దొంగలే ఈ అక్రమాలకు తెరతీసినట్లు సీసీ పుటేజీలో తేటతెల్లం అయినట్లు తెలిసినా విచారణాధికారులు ఆ విషయాలను గోప్యంగా ఉంచారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా విజిలెన్స్, ఐటీ, ఈడీ అదికారులతో విచారణ జరిపించి నిజాలను నిగ్గు తేల్చాలని అక్రమంగా తరలించిన రాయి సూత్రదారులను చట్టబద్ధంగా శిక్షించి రాయిని రికవరీ చేయాలని ప్రజా సంఘాలు, కార్మిక నాయకులు, సీపీఐ, సీపీఎం, పలువురు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

## తెదేపా కార్యాలయం ప్రారంభోత్సవం

### నియోజకవర్గ ప్రజల చూపు తెదేపా వైపు

### కార్యకర్తల జోలికి వస్తే ఎవ్వరిని వదలిపెట్టం ఖబడ్దార్

### తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి


తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

**పీలేరు, మే 7 ప్రభాతవార్త:**

పీలేరులో పండుగ వాతావరణంలో తెదేపా కార్యాలయం ఆదివారం తిరుపతిరోడ్డు మార్గంలోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా తెదేపా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించారు అనంతరం కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందిస్తున్న విజయాలు, కార్యక్రమాలు, సేవలు వెలకట్టలేనివని ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఆయన భరోసా కల్పించారు. పార్టీ కార్య క్రమాలపై ఎప్పుడు ఆదేశించిన అందుబాటులో ఉండి ప్రతికార్యక్రమాని విజయవంతం చేయడం అభినందనీయమని తెదేపా నూతన కార్యాలయంలో కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగించారు. తెదేపా పీలేరు నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా అవతరించడంలో ప్రతి కార్యకర్త కష్టందాగి ఉందని, అది పార్టీ ఎప్పుడు మరచిపోదని కొనియాడారు. నియోజకవర్గంలో కార్యక్రమాల్లో పాల్గొని వరుస విజయాలు అందిస్తున్న అందరికి కతజ్ఞతలు తెలిపారు. ప్రజాక్షేత్రంలో తెదేపా ముందంజలో ఉందని కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజలు అసహించుకోవడం హాస్యాస్పదంగా మారింది రాష్ట్రంలో ప్రజలు తెదేపా వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. తెదేపా కార్యకర్తలకు ఎవరైతే ఇబ్బంది పెడతారో అవే కష్టాలు వారికి తప్పదని హెచ్చరించారు. రాబోయే కాలంలో తెదేపా గెలవడం ఖాయం నియోజకవర్గ పరిధిలో ఎవరైతే భూఆక్రమాలకు పాల్పడ్డారో ఎవరిని వదిలిపెట్టే పరిస్థితి లేదన్నారు. పీలేరు నియోజకవర్గంలో ఇంతటితో వైసీపీ శకం ముగిసిందన్నారు. కిశోర్‌కుమార్‌రెడ్డిని ఓవైపే చూశారు రాబోయే ఎన్నికల్లో మరోవైపు చూస్తారని అన్నారు. నన్ను నమ్మి నావెంట ప్రతి కార్యకర్తను కాపాడుకొంటూ వారికి న్యాయం చేసే విధంగా అండగా ఉంటానని అన్నారు. నిజాయితీగా రాజకీయాలు ఎన్నో పర్యాయాలు చేశాము, ఏనాడు అనవసరంగా అక్రంగా చేయలేదు. తప్పుడు రాజకీయాలతో తప్పటడుగులతో తాళం వేసేవారిని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. తెదేపా కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు.

### జాతీయ స్థాయి పోటీలకు

# కస్తూర్బా విద్యార్థులు



**దువ్వూరు, మే 7, ప్రభాతవార్త:**

దువ్వూరుకు సమీపంలోని పుల్లారెడ్డిపేట గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థులు సయ్యద్ సతియా, నిహారికలు రోప్ జంప్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వీరిరువురు కృష్ణంపల్లె గ్రామం, దువ్వూరుకు చెందిన వారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో భారతీ విద్యామందిర్ పాఠశాలలో ఈనెల 2, 3 తేదీల్లో జరిగిన రోప్ జంప్ పోటీల్లో గెలుపొంది గోల్డ్, సిల్వర్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. వీరికి అక్కడ వివిధ ప్రశంసా పత్రాలు అందించారు. తద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం మల్లేశ్వరి తెలిపారు. ఈనెల 18న మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరి తల్లిదండ్రులు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ రవణమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

### పది ఫలితాల్లో

## వేంపల్లెలో మెరిసిన ఆణిముత్యాలు


సయ్యద్ తహసీన్, సుబ్రహ్మణ్యం

**వేంపల్లె, మే 7, ప్రభాతవార్త ః**

ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో వేంపల్లె ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. ఇందులో భాగంగా జడ్పీ ఉర్దూ పాఠశాలకు చెందిన ఎస్.తహసీన్ 568మార్కులు సాధించి ఉర్దూ మీడియం విభాగంలో జిల్లా టాపర్‌గా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాజాపర్వీన్‌ను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. 88మంది పరీక్షలు రాయగా 84మంది పాసైనట్లు ఆమె చెప్పారు. 71మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్, 9మంది సెకండ్, 4మంది థర్డ్ డివిజన్ సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో జడ్పీ బాలుర పాఠశాల నందు శివగణేష్, సుబ్రహ్మణ్యం అనే ఇరువురు విద్యార్థులు 571 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. అలాగే జడ్పీ బాలికల, జడ్పీ తాళ్లపల్లె, జడ్పీ రామిరెడ్డిపల్లె పాఠశాలల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.

## ప్రతి క్షణం భయం భయంగా..

### - మణిపూర్‌లో కడప విద్యార్థిని..



**కడప క్రైం, మే 7, ప్రభాతవార్త:**

మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న హింసాత్మక పరిస్థితుల నేపథ్యంలో ఇల్ఫాల్ నగరంలోని నీడ్ క్యాంపస్‌లో కడపకు చెందిన జాహ్నవి అనేవిద్యార్థిని చదువుకుంటోంది. అక్కడ జరుగుతున్న హింసాత్మక పరిస్థితుల కారణంగా వారి హాస్టల్‌లో భయం భయంగా గడుపుతున్నారు. అక్కడ జరుగుతున్న ఘటనలపై కడపలో కూడా ఆ యువతి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కడప మృత్యుంజయకుంటకు చెందిన (మిగతా IV వ పేజీలో)

### సరదాగా ఈతకు వెళ్లి

# ఇద్దరు యువకుల మృత్యువాత

### ఒకరి మృతదేహం వెలికితీత - రాత్రి కావడంతో గాలింపు నిలిపివేత


ధనుష్ మృతదేహం కోసం గాలిస్తున్న అగ్నిమాపకదళ ఈతగాళ్లు, చెరువులో పడి మృతిచెందిన యశ్వంత్‌కుమార్

**రాజంపేట అర్బన్, మే 7 ప్రభాతవార్త**

వేసవి సెలవుల్లో సరదాగా ఈతకు వెళ్లిన యువకుతు మృత్యువాత పడ్డారు. లోతు తెలియక చెరువులో పడి ప్రాణాలు వదిలారు. వారిని రక్షించేందుకు సహచర మిత్రులు చేసిన ప్రయత్నం కూడా సఫలం కాలేదు. రెండు కుటుంబాల్లో విషాదం నింపిన ఈ దుర్ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఆదివారం బలిజపల్లె రోడ్డులో ఉంటున్న ఆరుగురు యువకులు ఊటుకూరు చెరువులోకి ఈత కోసం సరదాగా వెళ్లారు. వారిలో యశ్వంత్‌కుమార్(23), గంపాల ధనుష్(20)లు ఇరుక్కుపోయారు. వారిని రక్షించేందుకు మిగతా స్నేహితులు కూడా ప్రయత్నించారు. అయితే గట్టెక్కే ప్రయత్నంలో ఇరుక్కున్న ఇద్దరు కూడా రక్షించేందుకు వెళ్లినవారిని గట్టిగా పట్టుకోవడంతో భయపడి ఒడ్డుకు వచ్చేశారు. జరిగిన విషయాన్ని అర్బన్ పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపకదళ అధికారి శివశంకర్‌రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లను చెరువులోకి దింపారు. సాయంత్రం 4.30 గంటల సమయంలో యశ్వంత్‌కుమార్ మృతదేహం వెలికితీశారు. ధనుష్ ఆచూకి లభించలేదు. సాయంత్రం చీకటి పడేంతవరకు ప్రయత్నించామని ఆయన పేర్కొన్నారు. చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలిపివేశామని చెప్పారు. తిరిగి సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపడతామని తెలిపారు. ధనుష్ తండ్రి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంగా ఉండడంతో తండ్రికి ధనుష్ చేదోడువాదోడుగా ఉంటూ పని చేస్తున్నాడు. విఆర్ఎస్ తీసుకుని కుమారుడికి ఉద్యోగం ఇప్పించాలనే ఆలోచనలో ఉండగానే దుర్ఘటన జరగడంతో ధనుషష్ తండ్రి క్రిష్ణ, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. రాజంపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### జగన్‌రెడ్డి నియంతృత్వ పోకడలను అణచివేయాలంటే

# చంద్రబాబును సీఎం చేయాలి

### - ఇదేం కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



**సంబేపల్లె, మే 7, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పోకడలను అణచివేయాలంటే చంద్రబాబునాయుడును వచ్చే ఎన్నికల్లో గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండల పరిధిలోని ఎస్.సోమవరం గ్రామ పంచాయతీలోని ఎగువ నల్లగుట్టపల్లి, దిగువ నల్లగుట్టపల్లె బావుల కాడపల్లి సోమవరం కస్బా గ్రామ పంచాయతీలోనే హరిజన వాడ, దేవరాజుగారిపల్లె, నడిమిరాజుగారిపల్లి, ఎగు వరాజు గారిపల్లెలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపటారు. ఇందులో మండల నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం రమేష్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ జగన్‌రెడ్డి చేత కాని పాలనపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలనపై ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును గెలిపిస్తే సమస్యలు తీరుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు చిన్నరెడ్డయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ నారా ప్రభాకర్ నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె వేణుగోపాల్ నాయుడు, నాగార్జునరెడ్డి, రాహుల్ నాయుడు, రామాంజనేయులు మల్లి కార్జున చంద్రయ్య, సాయిఎడ్డి, మోహన్, సురేంద్ర, తెదే పా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

## మండెం లక్ష్మీ నరసింహుని కళ్యాణం

వార్త IVవ పేజీలో

## అకాల వర్షాలకు ఉద్యానవన రైతులు అప్రమత్తంగా ఉండాలి

– ఉద్యానాధికారి జయభరత్‌రెడ్డి



సిద్దవటం, మే 7, ప్రభాతవార్త:

బద్వేలు ఉద్యానవన డివిజన్ పరిధిలోని సిద్దవటం, గోపవరం, అట్లూరు మండలాల్లోని ఉద్యానవన రైతులైన మామిడి, చీనీ, నిమ్మ రైతులు మోచా తుఫాను అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన అధికారి జయభరత్‌రెడ్డి తెలిపారు. మామిడి కోత దశలో ఉన్నందున ఎక్కువగా గాలులు నుంచి పంటను కాపాడడానికి పక్వానికి వచ్చిన కాయలను త్వరితగతిన కోయాలన్నారు. పక్షానికి 10-15 రోజులు ఉన్న చెట్లపైన పొటా షియం నైట్రేట్ 10 గ్రాములు+బోరాక్స్ 1.5 గ్రాములు లీటరు నీటికి పిచికారి చేయాలని ఉద్యాన రైతులు రైతు భరోసా కేంద్ర సిబ్బంది ద్వారా ఉద్యాన అధికారులు సూచనలను తప్పకుండా పాటిస్తే పంటను కాపాడుకోవచ్చున్నారు. వర్షం తరువాత రోజు ఎండగా ఉన్నప్పుడు కాపు దశలో చీన్నీజి ఉన్న తోటలలో బావిస్టిన్ 1 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేసి కాయ తెగులు నుంచి పంటను కాపాడుకోవాలని ఉద్యానవన శాఖాధికారి తెలిపారు.

## నేడు 33వ వార్డులో గడప గడపకు ఎమ్మెల్యే

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :

పట్టణంలోని 33వ వార్డులో సోమవారం ఉదయం 9గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నవాజ్‌బాషా చేపట్టనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. వార్డులోని చౌడేశ్వరినగర్ సచివాలయం పరిధిలోని మూడవ బజార్‌లో కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు అందరూ హాజరు కావాలని తెలిపారు. గడప గడప కార్యక్రమంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి చొరవ చూపనున్నట్లు తెలిపారు.

## చెత్త సేకరణలో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :

చెత్త సేకరణలో క్లాప్ ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం మన్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటియుసి మున్సిపల్ క్లాప్ ఆటో యూనియన్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లను నియమించి ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఈపి ఎఫ్, ఈఎస్‌ఐ, ఏజెన్సీ వారు చెల్లించలేదన్నారు. చెత్తసేకరిస్తున్న ఆటో డ్రైవర్లకు కనీస వేతనం రూ.18500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల మొదటి వారంలో జీతం చెల్లించాలనీ, డ్రైవర్లకు నెలలో రెండు రోజులు సెలవు ప్రకటించాల న్నారు. కార్యక్రమంలో మూర్తి, బబ్లూ, సాధిక్, హసీఫ్, రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ర్యాంకు సాధించిన భవ్యశ్రీ



మదనపల్లెక్రైం, మే 7 ప్రభాతవార్త:

పట్టణంలోని మల్లికార్జునసర్కిల్‌లో శ్రీచైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్ 1లో పదవతరగతి పరీక్షా ఫలితాల్లో 593మార్కులు జబ్బల భవ్యశ్రీ అనే విద్యార్థిని ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకును కైవసం చేసుకొంది. అదే విధంగా బ్రాంచ్-2లో అంజలి 592మార్కులు సాధించింది. వి.షర్వాని 590, కె.పూజిత 589, మొదటి బ్రాంచ్‌కు చెందిన విద్యార్థిని ఫాతిమా 577, హితేష్ 576 మార్కులు సాధించారు. 580మార్కులు సాధించిన విద్యార్థులు 30మంది, 500 మార్కులు సాధించిన విద్యార్థులు 46మంది సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్స్ ఆర్.విజయలక్ష్మి, శ్రీధర్‌లు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాలకు ఎంతో ప్రోత్సాహం అందించిన ఏజిఎం శ్రీనివాసులు, మొదటి బ్రాంచ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి, రెండవ బ్రాంచ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదర్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా బండెమ్మ జాతర



రామసముద్రం, మే 7 ప్రభాతవార్త :

మండలంలోని ఎలకపల్లె పంచాయితీలో బండెమ్మ తిరుణాళ్ళు వైభవంగా జరిగింది. శనివారం రాత్రి, ఆదివారం పగలు తిరుణాల జరిగింది. ఈ అమ్మ వారికి ప్రత్యేకంగా మహిళ లు దీలు బోణలు మోసి మొక్కులు తీర్చు కొన్నారు. అనంతరం అమ్మవారిని పుర వీధుల గుండా ఊరేగించారు. జాతరలో గ్రామంలోని బంధువుల సందడి నెల కొంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

## పుష్పపల్లకిలో ఊరేగిన వేణుగోపాలస్వామి

రామసముద్రం, మే 7 ప్రభాతవార్త :

మండలంలో కుదరుచీమనపల్లె పంచాయితీలో వెలసియున్న శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో అభిషేకాలు, పూజలు ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి కళ్యాణోత్సవం గ్రామ పెద్దలు, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో జరిగింది. వేణుగోపాలస్వామి పుష్పపల్లకి విద్యుత్ దీపాలంకరణతో ఉట్లోత్సవం చెక్కభజనలతో బళ్ళారి డ్రమ్స్, పల్లనగ్రోవి నడుమ మధ్యన ఊరేగించారు.

## మోడల్‌స్కూల్‌లో టెన్త్ ఫలితాలు



రామసముద్రం, మే 7 ప్రభాతవార్త :

మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచారుర. ఈ పాఠశాలకు చెందిన సుస్మిత 554మార్కులతో ప్రథమస్థానం, చెంబకూరుకు చెందిన తేజోవతి 547 మార్కులు, కేసిపల్లె విద్యార్థిని జమున 547మార్కులు, మట్లవారిపల్లె విద్యార్థిని పూజిత 522, మండలంలో 490మంది పరీక్షలు రాయగా ఇందులో 246మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిణిలను అభినందించారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియెగం చేసుకోవాలి



ఒంటిమిట్ట మే 7 ప్రబాతవార్త:

సమ మ్మర్ క్యాంపును ప్రతి విద్యార్ధి సద్విని యెగం చేసుకోవాలని కొత్త మాదవరం గ్రందా లయ ఆదికారి సుధాకర్ తెలిపారు. ఆదివారం కొత్త మాదవరంలో సమ్మర్ క్యాంపు సందర్భం గా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్దులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. సమ్మర్ క్యాంపు ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సుధాకర్ తెలిపారు.

## 7వ తేదీ నుంచి అమ్మవారి దర్శనానికి ఆన్‌లైన్‌లో టికెట్లు



లక్కిరెడ్డిపల్లె, మే 7, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవస్థానం లో అమ్మవారి దర్శనం కోసం ఈనెల 7వ తేదీ నుంచి దేవాదాయశాఖ ఆదేశాల మేరకు దన్‌లైన్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని కార్యనిర్వహణాధికారి రవీంద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి సేవలో భాగంగా చిన్న తీర్థం, పెద్ద తీర్థం, ప్రత్యేక దర్శనం, అభిషేకం అర్చనల కోసం ఆన్‌లైన్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆదివారం నుంచి పూర్తిస్థాయిలో ప్రభుత్వం అనుమతితో ఆన్‌లైన్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని భక్తులు ప్రతి ఆదివారం మిగతా వారాల్లో కూడా ఆన్‌లైన్ టికెట్లు బుక్ చేసుకొని అమ్మవారి దర్శనం పొందవచ్చన్నారు. ఈ సేవలను భక్తులందరూ సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన కోరారు.

## గంగమ్మ ఆలయ భూముల సమస్యను పరిష్కరించాలి



లక్కిరెడ్డిపల్లె, మే 7, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె గంగమ్మ తల్లి ఆలయ భూముల సమస్యను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గత 6 రోజుల నుంచి ఆలయ భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ కె.వెంకట రామరాజు, కో కన్వీనర్ సి.ఆంజనేయులు ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన రిలే దీక్షలో భాగంగా ఆదివారం గంగమ్మ ఆలయం ఎదుట భజన బృందంచే నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ ఆలయం పురాతన ఆలయం 700 సంవత్సరాల క్రితమే ఈ ఆలయం నిర్మిమైందని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న గంగమ్మ ఆలయ భూములను రెవెన్యూ ఎండోమెంట్ అధికారులు భూ సమస్యలను పరిష్కరించి భూములను పరిరక్షించాలని ఆయన తెలిపారు. ఇంత వరకు జిల్లా అధికారులు కానీ మండల స్థాయి అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఈ నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో బీహెచ్‌పీ నాయకులు ఆంజనేయులురెడ్డి, శ్రీరాములు, ఈశ్వరయ్య, జిల్లా బీజేపీ నాయకులు జానం బాలాజీ, కొర్లకుంట కృష్ణ, బత్తల హరి, గురువుల ఆదినారాయణ, హరినాథ, లక్మీదేవి పాల్గొన్నారు.

## నాణ్యత కొరవడిన జగనన్న ఇళ్ల నిర్మాణాలు

బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

ప్రొద్దుటూరు మే 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న కాలనీలలో నాసిరకమైన ఇళ్ల నిర్మాణాలు ఏపడుతున్నారని నాణ్యత కొరవడిందని తక్షణమే నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు డిమాండ్ చేశారు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెద్ద శెట్టిపల్లె గ్రామ సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ లోని జిల్లా నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత కొరవడిన నేపథ్యంలో పాడైపోయిన బేస్మెంట్లు దర్శనమిచ్చాయన్నారు. నిరుపేదల ఇల్లు నిర్మాణంలో అడిగే వారు లేరని రాసిన పనులతో ఇష్టం వచ్చిన రీతిలో నిర్మాణం చేపట్టడం సరికాద న్నారు వెంటనే పనులు నిలిపివేసి నాణ్యతా పరంగా కేంద్ర ప్రభుత్వ ప్రమాణా లు పాటించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు జగనన్న కాలనీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై బిజెపి చార్జిషీట్ వేస్తుందని తెలిపారు ప్రభుత్వ కాంట్రాక్టర్లు కాకుండా కొంతమంది ప్రజలు సొంతగా ఇంటిని నిర్మించుకుంటున్నారని కానీ ప్రభుత్వం ఇస్తున్న డబ్బు దేనికి సరిపోవడం లేదని బిల్లులు కూడా సకాలంలో అందడం లేదని గత్యంతరం లేక అప్పులు చేసుకుని ఇల్లు నిర్మాణం చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం, రాజుపాలెం మండల అధ్యక్షులు రామసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి సంజీవ, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి గొర్రె కృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశులు, రాజుపాలెం మండల నాయకులు వద్ది సుబ్బయ్య, గంగాధర్ రెడ్డి, మురళి, హరిబాబు, వద్దిపెద్ద సుబ్బయ్య పాల్గొన్నారు.

## మల్లయ్యకొండకు రెండు ఆర్టీసీ బస్ సర్వీసులు

– డీఎం వెంకటరమణారెడ్డి



తంబళ్లపల్లె, మే 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్య కొండ పుణ్యక్షేత్రానికి ప్రతి సోమవారం రెండు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపనున్నట్లు మదనపల్లె-1 డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి విలేకరులకు తెలిపారు. మల్లయ్యకొండకు ప్రతి రోజూ భక్తులు వస్తున్నా సోమవారం మాత్రం భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతుండడంతో ఈ సమస్యను స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఈ సమస్యపై స్పందించి అదనపు ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం మదనపల్లి-1 డిపో మేనేజర్‌కు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకు తంబళ్లపల్లె ఆర్టీసీ బస్టాండు నుంచి మల్లయ్య కొండకు సర్వీసు బయలు దేరుతుంది. 6.30 గంటలకు 2వ సర్వీసు బయలుదేరి సోమవారం పూర్తిగా సాయంత్రం వరకు సర్వీసులు కొనసాగుతాయని భక్తులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

## విజయభారతి స్కూల్‌కు అభినందనలు

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే రెండవ ర్యాంకు సాధించిన విజయ భారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థిని ఉన్నతి రెడ్డి 595మార్కులు సాధించడం పట్ల ఆదివారం పట్టణంలోని పలువురు అభినందనలు తెలిపారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా టాపర్‌గానే కాకుండా రాష్ట్రంలో రెండవ ర్యాంకు విజయ భారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌కు దక్కడం పట్ల ప్రజాప్రతినిధులతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు వ్యక్తం చేశారు. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, కువైట్ మాధవరెడ్డి తన అనుచరులతో కలసి కరస్పాండెంట్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

– గ్రంథాలయాధికారి జిలానీ బాషా



తంబళ్లపల్లె, మే 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె శాఖ గ్రంథాలయంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి జిలానీ బాషా పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు 5 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. ఈ శిబిరంలో విద్యార్థులకు దినపత్రికలు, కథల పుస్తకాలు చదివించడం, స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడంతో పాటు యోగా, క్యారమ్స్, చదరంగం ఇతరత్రా క్రీడలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ వేసవి శిబిరం ఈనెల 8 నుంచి జూన్ 11 వరకు జరుగుతుందని విద్యార్థులు ఈ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జిలానీ బాషా కోరారు.

## గురువులు దైవ సమానులు

– పూర్వపు విద్యార్థులు



తంబళ్లపల్లె, మే 7, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థికి విద్యా బోధన చేసే గురువులు ఎన్నటికీ దైవ సమానులని పూర్వపు విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జూనియర్ కళాశాలలో పూర్వపు విద్యార్థులు, గురువుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 2005-07 ఆర్థిక ఏడాది ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ పూర్వపు గురువులకు పాదాభిషేకం అనంతరం పుష్పాభిషేకం చేసే వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం వారిని పూలమాలలతో సత్కరించి దృశ్శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాడు తమ కాలేజీ లెక్చరర్లు చేసిన ఉపదేశాలు, సందేశాలు, నాడు ఏసిన అల్లరి పనులను గుర్తు చేసు కు న్నారు. నాడు వారు మమ్మలను దండించి సక్రమమైన మార్గంలో నడవడానికి సూచించి నేడు మేము సన్మార్గంలో ఈ స్థాయికి చేరడానికి వారు చేసిన కృషే కారణమని కొనియాడారు. మమ్మలను విద్యాపరంగా ప్రోత్సహించి అదే విధంగా క్రీడలు రాణించడానికి మా లెక్చరర్లు చూపిన శ్రద్ధ మరువలేమన్నారు. లెక్చరర్లు చూపిన శ్రద్ధ మరువలేమన్నారు. లెక్చరర్లు మాట్లాడుతూ విద్యార్థులందరూ మా బిడ్డలతో సమానమని అందరిని సమాన దృష్టితో చూసి ప్రతి ఒక్కరూ అభివృద్ధి లోకి రావాలని నేటికి ఆకాంక్ష, తపన ఉందన్నారు. అప్పట్లో విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని నేడు ఉన్నత స్థాయికి చేరి మమ్మలను ఈ విధంగా సన్మానించి, గౌరవించడం ఒకింత గర్వంగా ఉందన్నారు. అధ్యాపకులు అంటే గౌరవం లేని నేటి సమాజంలో రెండు దశాబ్దాలకు పైగా జరిగినా నేటికి నాటి గురువులను గుర్తుంచుకొని గౌరవించడం సంతోషంగా ఉందని మీరు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. చివరిగా గురువులు విద్యార్థులను పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ గత స్మృతులను స్మరించుకొని సంతోషంగా వ్యక్తం చేశారు. విద్యార్థులు చివరిగా తమ గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ కార్యక్రమానికి విశేష స్పందన



తంబళ్లపల్లె, మే 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమానికి రాత్రిపూత ఎసైతం ప్రజల్లో విశేష స్పందన కానవస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం మండలంలోని జుంజుర పెంట పంచాయతీలో తెదేపా నాయకులు, కార్యకర్తలు రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సంద ర్భంగా జగన్ ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోలు, గ్యాస్, నిత్యావసర సరుకులు కొనలేక నిరుపేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో పడినట్లు ఆయన చెప్పారు. ప్రతి గ్రామంలో రైతులు, మహిళలు, యువకులు, వృద్ధులు సైతం తెదేపాను ఆహ్వానిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అధికార పార్టీకి నిరుపేదల ఉసురు తగిలి నిట్టనిలవునా కూలడం ఖాయమని తిరిగి రాష్ట్రంలో టీడీపీ జెండా రెపరెపలాడి చంద్రబాబు సీఎంగా, మాజజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఎమ్మెల్యేగా రికార్డు మెజార్టీతో గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో మం డల టీడీపీ కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, తేజమూర్తి నాయుడు, తెదేపా యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, రామ్మోహన్‌రెడ్డి, ఎర్రసానిపల్లి రామ చంద్రారెడ్డి, బేరీ శ్రీనివాసులు, వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో శివశివాని స్కూల్ విజయకేతనం

కడప మే 7, ప్రభాతవార్త



పదవ తరగతి ఫలితాలలో శివశివాని స్కూల్ విజయకేతం ఎగుర వేసి నట్లు కరస్పాండెంట్ రమణి, డైరెక్టర్ నాగేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాల నందు 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారు. ఇంతటి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

## కురబసంఘం కార్యవర్గం ఎన్నిక

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :



చిత్తూరు జిల్లాలోని పుంగ నూరులో ఆదివారం కురబ, కురమ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీని వాసులు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షునిగా నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బలరామ్, ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం, గోయిందప్ప, మహిళా అధ్యక్షులుగా లత, యువత అధ్యక్షులుగా ఎం.రెడ్డిసుధా కర్, యువత ఉపాధ్యక్షులుగా గంగాధర్, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులుగా వెంకటరమణ, పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులుగా జయరామ్, పులిచెర్ల మండల అధ్యక్షులుగా కదిరి నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నుకొన్నవారిని రాష్ట్ర అధ్యక్షులు అభినందించారు.

## అద్భుతమైన ఫలితాలు సాధించిన చిన్నకేశంపల్లె విద్యార్థులు

బద్వేలు మే 7, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి గాను శనివారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ పాఠశాల 89% పలితాలను సాధించడమే కాకుండా, తమ పాఠశాల నుండి సి.వెంకట లక్ష్మి 517 మార్కులు సాధించగా, బి.సానియా 494 మార్కులను పొందిందన్నారు. ఉత్తీర్ణులైన 16 మందిలో పది మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో పాస్ కావడం గర్వంగా ఉందన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒక ప్రత్యేకతను సంతరించుకుం దన్నారు. 12 సంవత్సరాలలో 10 సంవత్సరాలు 100 శాతం ఫలితాలు సాధించిన ఘనత చిన్నకేశంపల్లె పాఠశాలకు ఉందన్నారు. ప్రతి ఏడాది ఐఐఐటీ కి తమ పాఠశాల నుండి ఎంపిక కావడం జరుగుతున్నదన్నారు. మంచి ఫలితా లను సాధించిన విద్యార్థులను అభినందించడంతోపాటు, అందుకు కారకులైన ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాదన విజయకుమార్, ఉపాధ్యాయులు పి.సుబ్రహ్మణ్యం, టి.పెంచలయ్య, ఎస్.గౌస్ బాషా, ఎస్.శశిధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీకై ఉద్యమిస్తాం

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న



రాష్ట్రంలో నిరుద్యోగులకు ఖాళీల భర్తీ కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం అధ్వర్యంలో మహ ఉద్యమానికి సిద్దం అని అవసరం అయితే త్వరలో ఛలో విజయవాడకు పిలుపునిస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు. డివైఎఫ్ఐ యువజన సంఘం అధ్వర్యంలో రెండు రోజుల పాటు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు బద్వేలు లో జరిగాయి అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో నిరుద్యోగులను జగన్ సర్కార్ విస్మరిస్తున్నాది అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అధికారంలోకి వస్తే ఏటా డిఎస్సీ,జాబ్ క్యాలెండర్, విడుదల చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి అని ఇంత వరకు ఉద్యోగాలకు నోటిఫికే షన్లు లేవు అన్నారు. ఉద్యోగాలు అడిగితే ప్రభుత్వం నిరుద్యోగుల మీద నిర్బందం విధిస్తూ వస్తున్నది అన్నారు.సంవత్సరాల నుండి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లు లో శిక్షణ తీసుకుంటూ,వేల రూపాయలు డబ్బులు ఖర్చులు చేసుకుంటున్నారు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను కలుపుకుని ఛలో విజయవాడకు కుడా పిలుపును ఇస్తామని అవసరమైతే అన్నారు. శిక్షణా తరగతుల్లో స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు అని రాష్ట్ర కార్యదర్శి రామన్న పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్, కడప నగర కార్యదర్శి డి.ఎం ఓబులేసు, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, మహిళ విభాగం కన్వీనర్ గురుదేవి, కోకన్వీనర్ నాగేశ్వరి, సువర్ణ, నాగార్జున, ప్రవీణ్, రమణా రెడ్డి, సుభాష్, యూసఫ్ పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో హజ్ యాత్రికులకు తీవ్ర అన్యాయం



కడప వైద్యవిభాగం, మే 7, ప్రభాతవార్త:

హత్ యాత్రికులకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో అన్యాయం చేసిందని ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ మండిపడ్డాడు. కడప నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్ యాత్ర కోసం ఏపీ నుంచి హజ్‌కు వెళ్లడానికి విజయవాడకు ఇమిగ్రేషన్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వ హజ్ యాత్ర వెళ్లే మైనార్టీలకు రేట్లు విపరీతంగా పెంచడం దారుణమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హజ్ యాత్రికులు హైదరాబాదు నుంచి వెళ్లేటప్పుడు ఒక్కొక్కరికి రూ.3.05లక్షలు ఖర్చు అయ్యేదని, కానీ ఏపీ నుంచి ఒక్కొక్క యాత్రికుడికి రూ.3.88లక్షలు పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒక్కొక్క హజ్ యాత్రికుడి నుంచి రూ.85వేలు అధికంగా తీసుకోవడం ఏంటని ఈ డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హజ్ యాత్ర అనేది ఎంతో పవిత్రమైందని, ముస్లింలు గౌరవంగా భావించే హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వ్యతిరేకంగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు.

## లజనతుల్ ఉలమా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వడుగులు

కడప వైద్యవిభాగం, మే 7, ప్రభాతవార్త:



కడప నగరంలోని బీడీ కాలనీలో ఉన్న మక్కా మస్జీద్‌లో లజనతుల్ ఉలమా కమిటీ ట్రెజరర్ మౌలానా నూరుల్లా ఆధ్వర్యంలో ఉచిత వడుగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సెక్రటరీ హజరత్ మౌలానా షేక్ హహ్మద్ అలీ రషీది మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వడుగుల కార్యక్రమం నిర్వహిం చామన్నారు. అలాగే గోధుమ పిండి, బ్రెడ్డు, పాలు జ్యూస్ ప్యాకెట్లు, విసనకర్ర, మందులు పంపిణీ చేశామన్నారు. ప్రముఖ వైద్యులు డా.ఎజాజ్ అహ్మద్, డా.ఫయాజ్ కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నా మన్నా రు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మస్జీద్ ముతవల్లి సయ్యద్ అన్వర్ బాషా, జనవికాస్ సేవా సమితి అధ్యక్షుడు ఎస్.ఎం.డి.తాహిర్, పలువురు ప్రముఖులు హాఫీజ్ అస్గర్ అలీ, రంతు బాషా పాల్గొన్నారు.

## తేజ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

వేంపల్లె, మే 7, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని తేజ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ బి.మహదేవరెడ్డి, హెచ్ఎం నాగేశ్వరమ్మలు అన్నారు. ఎస్.పర్వాన 576, సంరిన్ 568, అరుణ్ 561, గౌతమి 558, రాజేశ్వరి 544, మరో 7మంది విద్యార్థులు 500మార్కులకు పైగా సాధించినట్లు వారు తెలిపారు. విద్యార్థుల విజయానికి కారణమైన ఉపాధ్యాయులు వారు అభినందించారు.

## జిల్లా మొదటి స్థానం వికాస్ హైస్కూల్

కడప వైద్యవిభాగం, మే 7, ప్రభాతవార్త:



శనివారం విడుదల అయిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కడప నగరం అక్కాయపల్లిలోని వికాస్‌హైస్కూల్ విద్యార్థిని బి.లక్ష్మీ చేతన 600 మార్కులకు 596 మార్కులు సాధించి జిల్లా మొదటి, రాష్ట్రంలో 2వ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండ్‌తో పాటు హెడ్మాస్టర్ హమీద్, కడప ఇన్‌ఛార్జి అమీర్‌బాబులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరని అమీర్‌బాబు వారిని కొనియాడారు. భవిష్యత్తులో కూడా వికాస్ విద్యా సంస్థలు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి మరిన్ని ఘన విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్మాస్టర్ హమీద్, 22, 44, 46 డివిజన్ల ఇన్‌ఛార్జిలు శ్రీనివాసులు, భరత్, ఖాజాపీర్ పాల్గొన్నారు.

## వైభవంగా చిన్నయల్లమ్మ, పెద్ద యల్లమ్మ తిరుణాల

కేవి.పల్లె, మే 7 ప్రభాతవార్తః



మండలంలోని ఎంవి.పల్లె పంచాయతీ చీనేపల్లెలో వెలసిన శ్రీచిన్న యల్లమ్మ, పెద్ద యల్లమ్మ తిరుణాల అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు వివిధ గ్రామాల నుంచి చాందినీ బండ్లు డప్పు వాయిద్యాలు, బానా సంచా వేడుకలతో వచ్చి అమ్మవారి ఆలయ ప్రదక్షణలు జరిపి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ వెల్ఫేర్ సంస్థ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి రత్నాకర్‌రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



వాల్మీకిపురం, మే 7 ప్రభాతవార్తః

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌అని విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని స్థానిక జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. ఆదివారం రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్క రించుకుని స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో దేశనాయకుల చిత్రపటాలను పెట్టి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. కవి సంగీత విద్వాంసుడు, రచయిత విద్యావేత్త అయిన ఠాగూర్ 1861 మే 7న కోల్‌కత్తాలో జన్మించారని 1880 నుంచి కవి, రచయితగా జీవితం ప్రారంభించారన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. వీరి సేవల గురించి ప్రభుచరణ్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్

కేవి.పల్లె, మే 7 ప్రభాతవార్తః



మండలంలోని మారెళ్ల గ్రామ పంచాయతీలో ఆదివారం మానమ్మకం నువ్వే జగన్ మాభవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి పోస్టర్లు అతికించారు. ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచి మదనమోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రామకొండారెడ్డి, దినేష్ రెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండగగా శ్రీశక్తిమాత అమ్మవారి జాతర

వాల్మీకిపురం, మే 7 ప్రభాతవార్తః



పట్టణంలోని కడపరోడ్డు మార్గంలో వెలసిన శ్రీశక్తిమాత అమ్మవారి జాతర అగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజులు నుంచి అమ్మవారికి జాతర మహోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యాలు నడుమ మహిళలు భక్తి శ్రద్దలతో దీలుబోణాలు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం విశేష పూజలు నిర్వ హించి సాంప్రదాయ బద్దంగా సారెను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం తెల్లవారుజామున శ్రీశక్తిమాత అమ్మవారు పుష్ప పల్లకిపై అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ వాల్మీకిపురం క్షేత్రలోని మాఢ వీధుల్లోల ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పట్టణంలోని కడప రోడ్డు, ఎన్టీఆర్ కాలనీ, రామ్‌నగర్ కాలనీ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో శక్తి మాత అమ్మవారి ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## టెన్త్‌లో రాజు విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు

రాజంపేట అర్బన్, మే 7 ప్రభాతవార్త



విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహకారం, ప్రోత్సాహం ఉందని రాజు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘు రామరాజు, అకడమిక్ ఇన్‌ఛార్జి శేషారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాజు హైస్కూల్లో చదువుతూ టెన్త్ ఫలితాల్లో 592 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన మధుశాలిని, హాసినిలతో పాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి మిఠాయిలను పంపిణీ చేసింది. 589, 586, 584, 583, 582, 581 మార్కులు సాధించిన రాహిత్య, నిషితసాయి, యశస్విని, హాలేఖ్య, భరణి, కోమల్‌వర్మ, షాదిక్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ప్రధానో పాధ్యాయులు, అకడమిక్ ఇన్‌ఛార్జి సన్మానించారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరస్పర సహాయ సహకారాలు, ప్రోత్సాహం, అంకిత భావంతో పని చేయడం వల్లే రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించగలిగామన్నారు. సమిష్టి కృషితోనే 2012 నుంచి రాజంపేటలో టెన్త్ ఫలితాల్లో రాజు స్కూల్ నెంబర్‌వన్‌గా రాణిస్తుందన్నారు. మధుశాలిని, హాసిని తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు రాజు హైస్కూల్లో చదివినందుకు గర్వకారణంగా ఉందని భావోద్వేగంతో అన్నారు. కార్యక్రమంలో లోయర్ సెక్షన్ ఇన్‌ఛార్జి హబీబ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే విరాళం

పీలేరు, మే 7 ప్రభాతవార్తః



పట్టణంలోని నాయిబ్రాహ్మణ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాల యానికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి రూ.50వేలు విరాళం అందించినట్లు సర్పంచి డాక్టర్ హబీబ్ బాషా తెలిపారు. డంపింగ్‌యార్డు కోసం జాండ్ల పంచాయతీలో ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. షాదీమహల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలంలో సరిహద్దులు నిర్ణయించామన్నారు. ఆక్సా మసీదుకు నూతనబోరు మోటరు అమర్చినట్లు సర్పంచి తెలిపారు.

## అత్యధిక మార్కులు సాధించిన వేంపల్లె ఉషాకిరణాలు

**- పట్టుపట్టి విజయం సాధించిన పది విద్యార్థులు**



వేంపల్లె, మే 7, ప్రభాతవార్త ః

వేంపల్లె ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపరిచినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. పాఠశాల నుండి 93మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. జి.శ్రీలక్ష్మి 585మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. బి.విశ్వతేజ 583, ఎం.వెంకట లావణ్య 580, ఎం.సోమశేఖర్‌రెడ్డి 578, ఎస్.పూజిత 577మార్కులు, ఎస్.కీర్తి 577, డి.నందిని 576మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. 570కి పైగా 16మంది విద్యార్థులు, 540కి పైగా 54మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఇంతటి విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

**- ఇంజినీరు కావాలన్నదే లక్ష్యం ః** వీరపునాయునిపల్లెలోని వ్యవసాయ రైతు కుటుంబానికి చెందిన గుగ్గిల్ల శ్రీలక్ష్మి పదో తరగతి ఫలితాల్లో 585మార్కులు సాధించింది. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇంజినీరు కావాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. వీరపునాయునిపల్లెకు చెందిన దంపతులు రాజేశ్వరి, శ్రీనివాసులురెడ్డిల కుమార్తె శ్రీలక్ష్మి మంచి మార్కులు సాధించడంతో కరస్పాండెంట్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## శిక్షణకు మండల వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, మే 7, ప్రభాతవార్త:



జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థలో ఐదు రోజుల పాటు శిక్షణ పాల్గొంటున్నట్లు ముద్దనూరు మండల వ్యవసాయాధికారి ఎం.వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి 12 వరకు ఐదు రోజుల పాటు హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో ఉన్న జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) రాజేంద్రనగర్‌లో శిక్షణ కార్యక్రమానికి వెళ్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు ఎంపిక చేసిన ఉత్తర్వులు అందించారని తెలిపారు. క్షేత్ర నిర్ధారణ మరియు నిర్వహణ పరాన్నజీవి మొక్క నులిపురుగులకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా శిక్షణలో పాల్గొని కొత్త విషయాలను నేర్చుకోవడానికి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా నుంచి తనను ఎంపిక చేసినందుకు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఐపీహెచ్ఎంలో జరిగే వేరు వేరు శిక్షణ కార్యక్రమాలకు జిల్లా నుంచి ముగ్గురు మండల వ్యవసాయాధికారులను ఉన్నతాధికారులుఎంపిక చేసి శిక్షణకు పంపుతున్నారని తెలిపారు. శిక్షణలో పాల్గొంటున్నందువల్ల ఐదు రోజుల పాటు మండలంలోని రైతులకు అందుబాటులో ఉండనని తెలిపారు.

## ఘనంగా ఉచిత (ఖత్నా) వడుగుల కార్యక్రమం

జమ్మలమడుగు, మే 7, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టంలోని హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్ వలీ దర్గా వద్ద గల మదరసా ఏ ఫజులుర్రహ మానియా దారుల్ ఉలూం నందు జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిం చిన్నారులకు ఉచితంగా వడుగులు (ఖత్నా) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ మరియు 1వ వార్డు కౌన్సిలర్ ముల్లా జానీ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం కుటుంబాలు తమ చిన్నారులను తీసుకువచ్చి వైద్యునితో కుట్లు లేని విధంగా వడుగులు చేయించారు. అనంతరం వడుగులు చేయించుకున్న చిన్నారులకు నిర్వాహకులు ఒక జత బట్టలు, 5 కేజీల గోధుమ పిండి, ఒక కేజీ చక్కెర, అరకేజీ నెయ్యి, ఒక కేజీ చికెన్, చిన్నారికి లుంగీ తదితర వస్తువులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గురువులు నయీం బాషా ఖాద్రి మాట్లాడుతూ ఇప్పుడు చేయించిన వడుగుల కార్యక్రమంలో చిన్నారులకు వారం రోజులలో న యం అయ్యే విధంగా చేయించామని తెలిపారు. కార్యక్రమంలో 14 మంది చిన్నా రులకు ఉచితంగా వడుగులు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గురువులు మోషిన్ పాషా ఖాద్రి, తహసీన్ పాషా ఖాద్రి, హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్ వలీ, దర్గా కమిటీ సభ్యులు, యువకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవర మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు, వైస్‌ఛైర్మన్ బంగారురెడ్డి

ప్రొద్దుటూరు మే 7, ప్రభాతవార్త



మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో 48 సంవత్సరాల అనంతరం గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పెద్దమ్మ, చిన్నమ్మ అమ్మవారి దేవతల ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి, జంతు బలులు సమర్పించారు. చౌటపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల రెడ్డి, యువనాయకుడు దేసు రామమోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నర సింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, పొద్దు టూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి దేవర మహోత్సవానికి హాజరయ్యారు. మార్తల ఓబులండ్డి, దేసు రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

## పదవ తరగతి టాప్లను అభినందించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్ మే 7, ప్రభాతవార్త



ఆదివారం విడుదలయిన 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రొద్దుటూరు పాఠశాలల విద్యార్థులు మేడవరం వెంకట జయదేవ్ కాశ్యప్ 595, మాధురి 593, రాగరితిక 591, గురు ఆర్యక్రిష్ణ 591, కావ్యసుధ 590, నితీష్ 590 మార్కులతో ప్రొద్దుటూరు పట్టణంలో మరోసారి శ్రీచైతన్య విద్యార్థులు ఆధిక్యత నిరూపించుకున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభినందించారు. విజయానికి కారకులైన పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, ఏజీఎం నాగిరెడ్డిని ప్రశంసించారు. విద్యార్థుల అభి నందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య,వైస్ ప్రిన్సిపాల్ వీణా కుమారి, అకడమిక్ డీన్ జనార్ధన్, అకడమిక్ కోఆర్డి నేటర్ మురళీధర్‌రావు, సిబ్యాచ్ ఇంచార్జ్ విశ్వనాథ్, ఇంచార్జ్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

# అకాల వర్షాలు - రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు

**- వ్యవసాయ శాఖ అధికారులు**

జమ్మలమడుగు, మే 7, ప్రభాతవార్త:

ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయశాఖ అప్రమత్తం చేస్తోంది. వరి పంట వేసిన రైతులు చేను పడిపోయి నీటి మునిగితే బూజు తెగుళ్ల వల్ల గింజ రంగు మారే అవకాశం ఉంది. కాబట్టి వర్షాలు తగ్గిన వెంటనే లీటరు నీటికి 1.0 మి.లీ ప్రొపికోనజోల్ (టిల్ట్/బంపర్/ప్రొపిగార్డ్) లేక 1.0 గ్రా కార్బెండిజం లేక 2.0 గ్రా కార్బెండిజం మాంకోజెబ్ కలిపి పిచికారి చేసుకోవాలి. అలాగే కోత కోసే దశలో మనుషులతో కోత కోసిన పనలు వర్షానికి తడిసినట్లయితే గింజ మొలకెత్త కుండా ఉండడానికి 5శాతం ఉప్పు ద్రావణాన్ని (లీటరు నీటికి 50 గ్రా కల్లుప్పు) పనలపై పడే విధంగా పిచికారి చేయాలి. కుప్పలు వేసే సమయంలో తుఫాను లేదా అకాల వర్షాల వల్ల పనులు తడిసినట్లయితే కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 20 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించవచ్చు. నూర్పిన ధాన్యం 2, 3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాక పోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడు వాసన వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పును 20 కిలోల పొడి ఊక లేక 4 కిలోల వరి గడ్డితో కానీ కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల గింజ మొలకెత్తి చెడిపోకుండా నివారించవచ్చు. ధాన్యం పూర్తిగా తడిచి రంగు మారినప్పుడు ధాన్యానికి మార్కెట్ పూర్తిగా తగ్గి పోతుంది. కనుక ఇటువంటి ధాన్యం వచ్చి బియ్యం కంటే ఉప్పుడు బియ్యంగా అమ్ముకోవడం వల్ల నష్టాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చు.

**మొక్కజొన్న..** అధిక వర్షాల కారణంగా కోత దశలో ఉన్న పైరు కోత తరువాత కల్లం పైన ఆరబెట్టిన మొక్క జొన్నను వెంటనే కోత చేపట్టాలి. తడిసిన కండెలను గచ్చుపై పలుచగా పేర్చిఎండలో బాగా ఆరబెట్టి సాధ్యమైనంత త్వరగా నూర్పిడి చేపట్టాలి. కోత దశకు చేరువలో ఉన్న పంట నేలకు ఒరిగితే పొలంలోని నీటిని పిల్ల కాలువల ద్వారా బయటకు పంపించి చేనుపైన ప్రొపి కొనజోల్ 1 మి.లీ లేదా హెక్సా కొనజోల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జొన్న..** పంట కోతకు వచ్చిన వెంటనే సకాలంలో ఆలస్యం కాకుండా పంటను కోయాలి. పంట కోతకు 10-15 రోజుల సమయం ఉన్న పరిస్థితులలో కంకుల మీద బూజు నివారణకు ప్రొపికొనజోల్ 25% ఈసీ 0.5 మి. లీ లీటరు నీటికి వంతున కలిపి మందు ద్రావణాన్ని కంకులపై 7 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. వర్షాలు ఆగిన వెంటనే పొలంలో కంకులు తేమ ఆరిన వెంటనే పంటను కోయాలి. నూర్పిడి చేసిన తరువాత గింజలలో తేమ శాతం 10-12 % వచ్చే వరకు ఎండబెట్టాలి. డ్రయర్స్ సదుపాయం ఉన్న రైతులు గింజలను ఆరబెట్టుకోవడం ద్వారా పంట నష్టం కలగకుండా చేసుకోవచ్చు.

## ఇంటిరియల్ షో రూమ్‌లు ఏర్పాటు హర్షణీయం

**- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు**

రాయచోటి టౌన్, మే 7ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలో ఇంటిరియల్ షో రూమ్‌లు ఏర్పాటు కావడం హర్షణీయమని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిఅన్నారు. రాయచోటి పట్టణం చిత్తూరు మార్గంలో ప్రొప్ర యిటర్ నాగేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ లైఫ్-1 స్టెఫ్ సొల్యూషన్ ప్రారంభోత్సవంలో వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మేయర్ సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలలో మాడ్యులర్ కిచెన్, బెడ్ రూమ్ తదితర గదులను అందంగా త్రీడి డిజైన్‌లలో త్వరితగతిన సేవలను స్మార్ట్ లైఫ్ సొల్యూషన్ అందిస్తారన్నారు. కడప మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలును పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఛైర్మెన్ ఫయాజ్‌బాషా, కడప డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, వైఎస్సార్ సిఇ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, మాజీ జడ్పీటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, జానం రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్న పంజం, కొల్లం, బాబుల్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజపురం కాపుపల్లె నందు ఆదివారం ఘనంగా గంగమ్మకు పొంగుబాళ్లు చెల్లించారు. ఈ కార్యక్రమానికి దొంతిరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం ముఖ్యఅతిథులుగా పంజం సుకుమార్‌రెడ్డి, పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, బాబుల్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చల్లంగా చూడమ్మా గంగమ్మతల్లి అంటూ వారు మొక్కులు చెల్లించారు.

## మన్యం వీరుడికి ఘననివాళి

రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త



మన్యం వీరుడికి ఘనంగా 99వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక టోల్‌గేటు వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లి కన్వీనర్ గద్దం చెంగల్‌రాజు మాట్లాడుతూ తెల్లదొర లను మెడలు వంచి వారిని స్వదేవానికి తరలించడంలో అల్లూరి చేసిన సాహసం మరురానిదని, మన్యం వీరుడి జన్మదినం, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో వాకచర్ల సుబ్బారావు, బాలసుబ్రమణ్యం, సాంబశివ, చలపతి, వర్మ పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ పోస్టర్లు ఆవిష్కరణ

పోరుమామిళ్ళ రూరల్, మే 7ప్రభాతవార్త:



ఈనెల 8వ తేదీ సోమవారం నుండి పోరుమామిళ్ళ గ్రంథాలయంలో ప్రారం భం కానున్న సమ్మర్ క్యాంప్ పోస్టర్లను గ్రంథలయ అధికారి పి. ఆఫ్రిది, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్‌లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెల 11వ తేదీ వరకు సమ్మర్ కా ్యంప్ ఉంటుందన్నారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞా న వంతులు కావాలన్నారు. పాటలు డ్రాయింగ్, చెస్, కా ్యరమ్స్, కథలు చెప్పడం, చదవడం వంటి కార్యక్రమాలు విద్యార్థుల కోసం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జ్ఞానవిజ్ఞా న వేదిక నాయకులు ఖాసీమ్ వల్లి, యాసిన్, పాఠకులు మోక్షిత, రేవంత్, సన్ని, బన్ని, లక్ష్మీనారాయణ, సిద్దయ్య, ఖదీర్ పాల్గొనా ్నరు.

## ప్రత్యూష హైస్కూల్ మండలంలో ప్రథమ స్థానం

పుల్లంపేట, మే 7 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలోని ప్రత్యూష హైస్కూల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 38 మందికి గాను 35 మంది విద్యార్థులు పాసై మండలంలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ చందనబాబు తెలియజేశారు. 92.1 శాతంతో మండలంలో ఉన్న అన్ని పాఠశాలల కంటే ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ఆయన వివరించారు. కె.యామిని విద్యార్థినికి 566 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం రాగా మండలంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. రేఖ, భావన 65 మార్కులతో పాఠశాలలో రెండో స్థానం, ఎస్.షమీహా 557 మార్కులతో మూడో స్థానంలో నిలిచిందన్నారు. మిగిలినవారు 500కు పైగా 6 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. మిగిలిన 26 మంది విద్యార్థులు మొదటిస్థానంలోనే పాసవ్వడం గర్వకారణమన్నారు.

## కారుబైక్ ఢీ...ఇద్దరికి గాయాలు

మైదుకూరు మే 7, ప్రభాతవార్త



కారు బైకు ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. మైదుకూరు మండలం మిట్టమానుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన శ్రీకాంత్, చరణ్ తేజ ఆదివారం సాయంత్రం వనిపెంట నుండి బైక్ మీద సొంత ఊరు మిట్టమానుపల్లె ఎస్సీ కాలనికి వెళుతున్న సమయంలో బ్రహ్మంగారి మఠం నుండి వనిపెంట వైపు వస్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొనడంతో బైక్ మీద ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడ్డ వారిని 108అంబులెన్సులో మైదుకూరులోని కె.సి.సి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం మరొక్క 108 అంబులెన్సులో కడప రిమ్స్‌కు తరలించినట్లు కె.సి.సి హాస్పిటల్ వైద్యులు తెలిపారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం

ఓబులవారిపల్లె, మే 7, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఓబులవారిపల్లె గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు లైబ్రేరియన్ బాషా తెలిపారు.ఈనెల 8వ తేదీ నుంచి జూన్ 11 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో పుస్తక పఠనం, కథలు, రాజ్యాంగం, పొలిటికల్, విద్యార్థులకు ఉపయోగపడే పాఠ్యపుస్తకాలను అభ్యసించేలా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు

**- మండల టాపర్ బజార్ వాసు**

ఓబులవారిపల్లె, మే 7, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో శనివారం పదో తరగతి పరీక్షలు ఫలితాలు విడుదల కావడంతో అందులో 90శాతం ఉత్తీర్ణత సాధించడంతో మండల టాపర్‌గా బజార్ వాసు 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించడం జరిగింది. 2వ స్థానంలో ఏపీఎండీసీ పాఠశాలలో చదువుతున్న ఉమేష్ సాయి 575 మార్కులు, వై.కోట గ్రామానికి చెందిన సంతోష్ 575 మార్కులు సాధించి మండలానికి ఆదర్శంగా నిలవడంతో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, తహసీల్దార్ పీర్‌మున్నీ, ఎండీవో విజయారావు, సర్పంచ్ ఈశ్వరయ్య మండలంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. 1, 3 స్థానాలు వై.కోట గ్రామానికి చెందిన వ్యక్తులు కావడం విశేషం. మారుమూల ప్రాంతమైన వై.కోటలో విద్యా కుసుమాలు వికసింప జేశాయని పల్లెల నుంచి పట్టుకొమ్మల్లాంటి విద్యార్థులు విద్యలో రాణించి గ్రామానికి, మండలానికి ఆదర్శంగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమని, విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వై.కోట, మంగంపేట, ముక్కవారిపల్లె, ఓబులవారిపల్లె, పెద్ద ఓరంపాడు పాఠశాలల ఉపాధ్యాయులు తెలిపారు.

## వైసిపి సర్కార్‌పై బిజెపి ఛార్జిషీట్

**- బిజెపి కిసాన్‌మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు**



పోరుమామిళ్ళ రూరల్, మే 7ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో వైసిపి నాయకులు చెప్పినటువంటి వాగ్దానాలు నేడు నెరవేర్చని కారణంగా, వైసిపి నాయకులు చేస్తున్నటువంటి దౌర్జన్యాలు, భూకబ్జాలు, అరాచకాలు మొదలగు వాటిపైన ఛార్జిషీట్ దాఖలు భారతీయ జనతా పార్టీ భావించిందని బిజెపి కిసాన్‌మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఛార్జిషీట్ కమిటీలో మొత్తం 11 మందితో కమిటీ ఉంటుందన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురంధరేశ ్వరి, బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌లు ఉమార్గదర్శకులుగా వ్యవహరిస్తారన్నారు. మిగతా 9 మందిలో చాలా మంది రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే కమిటీ మెంబర్లుగా నియమితులయ్యారు. ఛార్జిషీట్ కార్యక్రమంలో భాగంగా కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి నాయకులు ఆదివారం పర్యటించి ప్రజల నుండి సమస్యలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ, కిసాన్‌మోర్చా మండల నాయకులు జగన్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు

రామాపురం, మే 7ప్రభాతవార్త:



మండల కేంద్రమైన రామాపురంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో నేటి నుంచి జూన్ 16వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించబడతాయని గ్రంథాల యాధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. గ్రంథాలయంలో చిన్నపిల్లలకు పనికివచ్చే కథలు, పుస్తకాలు విద్యార్థులకు పనికి వచ్చే పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులకు సెలవు దినాల్లో తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రంథాలయంలో విద్యార్థులు వారికి అవసరమైన పుస్తకాలు చదువుకునే అవకాశం కల్పించాలని ఆయన చెప్పారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవడం వల్ల తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు.

## రెవెన్యూ అధికారుల రూటే సపరేట్

రాజంపేట, మే 7 ప్రభాతవార్త :



భూమిని స్వాధీనం చేసుకునేందుకు జెసిబితో చదును చేస్తున్న దృశ్యం

ఎన్నో దశబ్దాలా క్రితం రిజిష్టర్ అయిన భూమిని చేజర్ల వాసుదేవరాజు పేరున ముటేషన్ చేసేందుకు గత కొన్ని నెలలుగా తిప్పుకొని ఇతరులకు దారాదత్తం చేసేందు ప్రయత్నిస్తున్నారు. ఆయన జిల్లా కలెక్టర్ దగ్గర నుంచి చెప్పించిన రెండునెలల తర్వాత ఎట్టకేలకు ఈనెల 5న రాత్రి ముటేషన్ చేశారు. దీనిని కూడా 1బి లో, డి పట్టా అని, అడంగల్ లో పట్టా అని తప్పుడు తడకలతో చేశారు. ఇది ఇలా ఐతే అదే భూమి ప్రభుత్వం భూమని ఆక్రమించి వేరేవాళ్లకు ధోచి పెట్టి బాగా దోచుకొనేందుకు కంకణం కట్టుకొన్నట్లు, తెలుస్తుంది. దీనికి గాను జనాలను నమ్మించేందుకు వి. ఆర్. ఓ. ను సచివాలయం సర్వేయర్ ను ఇద్దరు పోలీస్ లను అక్కడ పెట్టి దౌర్జన్యం తో హక్కున భూమి రైతును భయపెట్టి ముటేషన్ చేసిన భూమినే జె.సి.బి. యంత్రం తో సాగు చేయించడం రెవెన్యూ అధికారులకే ఎరుక ఈ విషయమై తహసీల్దార్ ను వివరణ కోరగా అలానా చూస్తామని చులకన సమాధానం చెప్పారు.

# దాతల సేవలు సంతోషకరం

**- ఆర్యవైశ్య స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి**



మజ్జిగ వితరణ చేస్తున్న తిరుమల ట్రస్ట్ తులసి సుధాకర్. దయాగ్నోస్టిక్ సెంటర్ నాగేంద్ర కుటుంబ సభ్యులను సత్కరించిన ఆర్యవైశ్య ప్రముఖులు.

**బద్వేలు అర్బన్, మే 07 ప్రభాతవార్త :**

సమాజంలో ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వాలన్నా, సామాజిక సేవ చేయాలన్నా దాతలు ఎంతో అవసరం అని ఆర్యవైశ్య స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, పట్టణ మహిళా అద్యక్షురాలు చింతకుంట ధనమ్మ, ఆర్యవైశ్య మహిళా జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత అన్నారు. ఆదివారం తాడిపత్రికి చెందిన కీ॥శే॥ వంకదారి ఆంజనేయులు, సతీమణి కీ॥శే॥ లక్ష్మీకాంతమ్మ, కడపకు చెందిన కీ॥శే॥ మేడా వైద్యనాథం, సతీమణి కీ॥శే॥ రాజేశ్వరమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసిన మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మరియు పలువురు మహిళల చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుమల ట్రస్ట్ తులసి సుధాకర్ విచ్చేసి, వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో వారు ముందుకు రావడం ఎంతో అభినందనీయం అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని దాతల సహకారంతో మహిళా మండలి వారు ముందుకొచ్చి మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో వందవాసి ధనమ్మ, పేర్ల కళ్యాణి, వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ఉరిమి నాగేంద్ర, కనుమర్లపూటి నాగేంద్ర, నేలపాటి బాబు తదితరులు పాల్గొన్నారు. సాయికృష్ణ దయాగ్నోస్టిక్ సెంటర్ వారి సహకారంతో 500 మందికి మజ్జిగ వితరణ: వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నెల్లూరు రోడ్‌లోని సాయికృష్ణ దయాగ్నోస్టిక్ సెంటర్ యజమాని బి.నాగేంద్ర, సతీమణి జ్యోతి, కుమార్తెలు నక్షత్ర, నైనిషాల పుట్టిన రోజు సందర్భంగా సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఆర్యవైశ్య ప్రముఖులు తుమ్మలపెంట సురేష్ బాబు, ముచ్చర్ల సత్యనారాయణ, జొన్నలగడ్డ సుధాకర్‌లను సత్కరించారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మజ్జిగ వితరణ ఏర్పాటు చేయడం సంతోషకరమని, తమ పిల్లల పుట్టిన రోజు పురస్కరించుకొని పలువురికి మజ్జిగ వితరణ సంతోషంగా ఉందన్నారు. మరి కొందరు దాతలు ముందుకొచ్చి వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మజ్జిగ వితరణకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, సతీమణి గంగాదేవి, సుధాకర్, సతీమణి సమీర, వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, కొలిశెట్టి సుబ్బారావు, నాగేంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి అవార్డు అందుకున్న మదనమోహన్‌రెడ్డి

**పీలేరు, మే 7 ప్రభాతవార్త:**



బీఎస్‌ఎఫ్‌లో ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు, సర్వీసులో ఉన్న పుడు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు సేవా పతకం లభించింది. మే 3వ తేదీ బెంగుళూరులో మదనమోహన్‌రెడ్డి అం దుకున్నారు. స్వస్థలం కలికిరి మండలం రంగనాథపురం కాగా ప్రస్తుతం జేకే నగర్ పీలేరులో నివాసం ఉంటున్నారు. రాష్ట్రపతి మెడల్ అందుకున్న నేపథ్యం లో మదనమోహన్‌రెడ్డి ఆదివారం ఉదయం 11గంటలకు మయూరినాథ్‌స్వామి నర్తనశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనసన్మాన కార్యక్రమం కూడా ఉన్నది. ప్రతిష్ఠాత్మకమైన సేవ పతకం లభించడం మనందరికి గర్వకారణం.

# గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం

**ఓబులవారిపల్లె, మే 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఓబులవారిపల్లె గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు లైబ్రేరియన్ బాషా తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి జూన్ 11 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో పుస్తక పఠనం, కథలు, రాజ్యాంగం, పొలిటికల్, విద్యార్థులకు ఉపయోగపడే పాఠ్యపుస్తకాలను అభ్యసించేలా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు ఆకస్మిక మృతి

**పలువులు సంతాపం**

**చిట్వేలి, మే 7 ప్రభాతవార్త**



చిట్వేలి మండలంలో సుదీర్ఘకాలం పాటు పాత్రికేయునిగా సేవలందించిన చిట్వేలి గ్రామ నివాసి అంతటి విశ్వేశ్వరగౌడ్(49) గుండెపోటుతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సౌమ్యుడు, టిడిపి బాధ్యులు కస్తూరి విశ్వనాథంనాయుడు, గ్రామ ఉపసర్పంచ్, వైసిపి నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, ఎస్‌బిఐ మేనేజర్ ఎం.కుమార్, అధికారులు, మండల పాత్రికేయులు, బంధుమిత్రులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

# కరిముల్లా కుటుంబానికి చేయూత

**నందలూరు, మే 7 ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్ ట్రేడ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బొజ్జా రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అన్నమయ్య ప్రైవేటు ఎల క్ట్రికల్ యూనియన్ నేతృత్వంలో నందలూరుకు చెందిన ఎలక్ట్రిషియన్ కీ.శే. కరిముల్లా కుటుంబానికి ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్ ట్రేడ్ యూనియన్ నాయకులు వచ్చి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా అన్నమయ్య ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్‌వారు 5 వేల రూపాయలు కీ.శే. కరిముల్లా కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎల క్ట్రికల్ కార్మికులకు ఏవిధంగా సహాయం అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు కె.కృష్ణమూర్తి, శ్రీరాములు, బాలలింగమూర్తి, షేక్ మహబూబ్‌బాషా, మణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరం ర్యాలీ

**నందలూరు, మే 7 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ర్యాలీని నిర్వహించారు. గ్రంధాలయ డైరెక్టర్ ఆదేశాల, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఉషారాణి ఆదేశాల ప్రకారం మే 8వ తేది నుంచి జూన్ 11వ తేది వరకు ఈ విజ్ఞాన శిబిరం ఉంటుందని స్థానిక గ్రంథాలయశాఖ అధికారి రవిశంకర్‌రాజు తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు గ్రంధాలయంలో పేర్లు నమోదు చేసుకొని ప్రతిరోజు హాజరు కావాలని ఆయన కోరారు. ఆదివారం విజ్ఞాన సదస్సు కోసం గ్రంధాలయానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు జూన్ నెల 11న అందిస్తామని రవిశంకర్‌రాజు తెలిపారు.

# అదేజోరుగా వానలోనే బండలాగుడు పోటీలు

**వెల్లాల బండలాగుడు పోటీలలో బేతంచెర్ల ఎద్దులకు మొదటి బహుమతి**



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు కానాల బలరామిరెడ్డి

**రాజుపాళెం, మే7, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం శ్రీచెన్నకేవస్వామి రథోత్సవంను పురష్కరంచుకొని ఆలయ కమిటి చేర్మేన్ కానాల విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు బలరామిరెడ్డి రాష్ట్రస్థాయి సీనియర్స్ వృషభరాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించగా మొదటి బహుమతి నంద్యాల జిల్లా భేతంచెర్ల గ్రామానికి చెందిన మేకల వెంకటరాముడు ఎద్దులు దక్కించుకొని రూ.1లక్షా10వేలు గెలుపొందాయి. రెండవ బహుమతి గుంటూరు జిల్లా తాడేపల్లి గ్రామనికి చెందిన లక్కిరెడ్డి నిక్షేత్‌రెడ్డి మరియు గద్వాల్ జిల్లా చెర్లగార్లపాడు రామాంజనేయులు ఎద్దులు రూ.75 వేలు దక్కించుకొన్నాయి, మూడవ బహుమతి కృష్ణా జిల్లా కానూరు గ్రామనికి చెందిన సుబ్బారావు ఎద్దులకు రూ.50వేలు పొందాయి. నాల్గవ, ఆయిదవ, ఆరవ బహుమతులు వరుసగా 30వేలు, 20వేలు, 10వేలు చొప్పున నాల్గవ బహుమతి బాపట్ల జిల్లా వేటపాళెం గ్రామానికి చెందిన శిరీష, శివక్రిష్ణల ఎద్దులకు, ఆయిదవ బహుమతి నంద్యాల జిల్లా జిల్లెల గ్రామనికి చెందిన రవితేజశ్వరరెడ్డి ఎద్దులకు, ఆరవ బహుమతి కడప జిల్లా కీర్తిపల్లె గ్రామానికి చెందిన భరత్‌కుమార్ మరియు చెర్లో పల్లి గ్రామనికి చెందిన శివరామిరెడ్డి ఎద్దులలు దక్కించు కొన్నాయి. బండలాగుడు పోటీలు తిలకించుటకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గత ఎడాది లాగే ఈఎడాది కూడా పోటీలు జరుతున్న సమయంలో మద్యలో జోరువాన కురువటంతో రెండు జతలు ఎద్దులకు వర్షంలోనే పోటీలు నిర్వహించటంవిశేషం, తిలకించుటకు ప్రజలు వర్షంను లెక్కచేయకుండా తిలకించటం జరిగినది.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

**రమేష్ బాబు చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకున్న డివి**

**- జిఎన్ గోల్డ్ ప్యాలెస్ గానుగపెంట రమేష్ బాబు**



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకున్న బలిజ సేవా సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు.

**బద్వేలు అర్బన్, మే 07 ప్రభాతవార్త :**

ఎస్‌బివిఆర్ కళాశాలలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ఆదివారం బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డివి) మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జిఎన్ గోల్డ్ ప్యాలెస్, 6వ వార్డు ఇన్‌ఛార్జ్ గానుగపెంట రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో గానీ, తాము చేస్తున్న పనులలో గానీ మనసు ప్రశాంతంగా ఉండాలంటే ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఒక గంట పాటు షటిల్, క్రికెట్, వాలీబాల్, యోగా, నడక లాంటివి చేయడం వలన మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటమే కాకుండా వాటి ద్వారా శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు క్రికెట్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కించుకోవడం సంతోషకరం అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం పెద్ది మెన్స్‌వేర్ పెద్ది సుధాకర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ వ్యాయామంతో పాటు క్రీడల పట్ల కూడా మక్కువ చూపడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది మెన్స్‌వేర్ ప్రొప్రైటర్ పెద్ది సుధాకర్, గౌనిపురం శివకుమార్ రాజు, బాసికాల శ్రీనివాసులు, నారాయణ, రవి శంకర్, శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రవీంద్రనాథ్‌ఠాగూర్‌కు ఘన నివాళి

**కడప వైద్యవిభాగం, మే 7, ప్రభాతవార్త:**



కడప నగరం పాత కలెక్టరేట్ ఎదుగా ఉన్న జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వారి కార్యాలయంలో ఆదివారం ఉదయం రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ మునిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ భారతదేశానికి జనగణమన అనే ఎంతో పవిత్రమైన గీతాన్నిఅందించిన మహనీ యుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అని కొనియాడారు. రాయల్ రషీద్ సంస్థ అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, జిల్లా పెన్షన్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి క్షణం భయం భయంగా..

(మొదటి పేజీ తరువాయి)

వెంకటరమణ, సుశ్మితలకు ఇరువురు కుమార్తెలు. పెద్ద కుమార్తె కొత్తపేట జాహ్నవి కడపలో ఇంటర్ పూర్తి చేసి నీట్ రాయగా మనిపూర్‌లో గత ఏడాది ఆ యువతికి అక్కడే సీట్ వచ్చింది. మణిపూర్‌లో చదువుతున్న ఆ యువతి ఆ ప్రాంతంలో నెలకొన్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో భయాందోళనలో కుటుంబ సభ్యులున్నారు. ఈ ఘటనల వల్ల విద్యార్థిని హాస్టల్ గదులకు పరిమితం కావడంతో సరైన సౌకర్యాలు లేకపోవడంతో వారు మరింత ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఆ యువతి తండ్రికిఫోన్ చేయగా ఆయన రెండో కుమార్తె వైష్ణవితో ఫోన్‌లో మాట్లాడగా తన సోదరి ఉన్న ప్రాంతం సమీపంలోని అర కిలో మీటరు పరిధిలో పేలుడు జరిగినట్లు ఫోన్‌లో తెలిపింది. ప్రస్తుతం హాస్టల్‌లో సురక్షితంగా ఉందని తెలిపారు. అక్కడ జరుగుతున్న సంఘటనలు చూస్తే తమకు చాలా భయంగా ఉందని స్వగృహానికి రప్పించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న వ్యవసాయధికారి

**జమ్మలమడుగు, మే 7, ప్రభాతవార్త:**



మైలవరం మండలం కర్మలవారిపల్లె గ్రామంలో వెలసిన గ్రామ దేవత పెద్దమ్మ అమ్మ వారి గుడి వద్ద గ్రామ ప్రజలు మరియు పెద్దలు భక్తులు అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముద్దనూరు మండల వ్యవ సాయాధికారి సొంత గ్రామ వాసి అయిన మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆయన కుటుంబ సభ్యులు తన సొంత గ్రామంలో వెలసిన పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శనం చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం ఏయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 400 మంది ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సతీమణి రాధ, కుమార్తె దివ్య, కుమారుడు నిహల్ రెడ్డి, కుటుంబ సభ్యులు కృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి, జైల్ పర్యవేక్షణాధికారి హర్ష వర్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి నాగేశ్వరీ, చరణ్ తేజ్‌రెడ్డి, మధు హాసిని పాల్గొన్నారు.

# వైభవంగా వెల్లాలశ్రీచెన్నకేశవస్వామి రథోత్సవం



**రాజుపాళెం, మే07, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీచెన్నకేశవస్వామి రథోత్సవం ఎంతో వైభవంగా వేదపండితుల మంత్రోశ్చరణతో, పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తుల జయజయగోవిందనామాల శ్మరణలతో కనుల పండుగగా జరిగినది. తొలుత శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీచెన్నకేశవస్వామి ఉత్సవవిగ్రహాలకు వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, రథాంగహోమం నిర్వహించి, కుమ్మరుల భోనం సమర్పించాక ఆలయ కమిటి చేర్మేన్ కానాల విజయలక్ష్మీ అధ్యక్షతన, ఇ.ఓ నరసయ్య ఆద్వర్యంలో భక్త జనసందోహం నడుమ వెల్లాల దేవస్థానం నాలుగు మాడవీధుల్లో స్వామివారి రతోత్సవం వైభంగా సాగింది. పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీవరాయస్వామి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి, శ్రీలక్ష్మీనరశింహ్మాస్వామి ఆలయాలన్నీ ప్రత్యేక అలంకరణలతో భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల సౌకర్యార్థం అన్నదానం, చల్లని పానీయాలు, మజ్జిగ, పానకం పంపిణీ చేశారు. రథోత్సవంలో ఎటువంటి సమస్యలు లేకుండా యస్ఐ రాజగోపాల్ తన పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు బలరామిరెడ్డి, పగిడేల సర్పంచ్ రాధా, ఆలయ కమిటి సభ్యులు, సిబ్బంది, ఉభయదాతలు పాల్గొన్నారు.

# మండెం లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డిలు



**చిన్నమండెం, మే 7ప్రభాతవార్త:**

చిన్నమండెం మండలం జిల్లా వాండ్లపల్లె సమీపంలో ఉన్న మండెం లక్ష్మీ నరసింహస్వామికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డిలు ప్రత్యేక పూజలు గావించారు. మొలకల పౌర్ణమి సందర్భంగా నిర వ్రహిస్తున్న లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలకు పూర్ణకుంభ స్వాగతం పలికి వారిచేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి, పూజారులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువలతో సత్కరించి ఆశీర్వదించారు. రూ.1.50 కోట్ల నిధులతో త్వరలో చేపట్టనున్న ఆలయ నిర్మాణ అభివృద్ధి పనులుపై శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

**- రత్నం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం**



కె.వెంకట సాయిరాం. బి.హరి కుమార్. పి.వెంకట గౌరీ శంకర్ రీన.

**బద్వేలు అర్బన్, మే 07 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం అభినందించారు. కె.వెంకట సాయిరాం 576 మార్కులు, బి.హరికుమార్ 546 మార్కులు, పి.వెంకట గౌరీ శంకర్ 546 మార్కులు, ఎస్.రీనా 532 మార్కులు, ప్రవల్లిక 530 మార్కులు, రేష్మ 530 మార్కులు, సుమంత్ కుమార్ రెడ్డి 528 మార్కులు, త్రివేణి 527 మార్కులు, సస్య 521 మార్కులు, అయేష సిద్దిక్ 517 మార్కులు, ప్రణతి 509 మార్కులు, హన్న రిషిక 509 మార్కులతో పాటు, 500 మార్కులు పైగా పలువురు విద్యార్థులు సాధించారు. అనంతరం కరస్పాండెంట్ తలారి రత్నం మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న అతి సాధారణ విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించడం సంతోషకరం అన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. తమ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్యాబోధన, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే విద్యార్థులు ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. విద్యార్థులు పై తరగతులకు 10వ తరగతి కీలకం అని, భవిష్యత్తులో బాగా చదువుకొని మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు పలువురు విద్యార్థులను అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలోకి రండీ: తులసిరెడ్డి

**ఒంటిమిట్టమే 7ప్రబాతవార్త:**

జగన్ పని ఆయిపోయిందని వైకాపా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి రండీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని రాజశేఖర్‌రెడ్డి ఆశయాన్ని నేరవేరుద్దామని తెలిపారు. ఆరు సూత్రాల కార్యక్రమాన్ని ఆమలు చేస్తామన్నరు. ఈ కార్యక్రమంలో రాజ ంపేట ఇన్‌చార్జి సోమిశెట్టి మనోహర్‌బాబు, మండల నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, రమణ తదితరులుపాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు అభినందనలు

**- మండల టాపర్ బజార్ వాసు**

**ఓబులవారిపల్లె, మే 7, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో శనివారం పదో తరగతి పరీక్షలు ఫలితాలు విడుదల కావడంతో అందులో 90శాతం ఉత్తీర్ణత సాధించడంతో మండల టాపర్‌గా బజార్ వాసు 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించడం జరిగింది. అలాగే 2వ స్థానంలో ఏపీఎండీసీ పాఠశాలలో చదువుతున్న ఉమేష్ సాయి 575 మార్కులు, వై.కోట గ్రామానికి చెందిన సంతోష్ 575 మార్కులు సాధించి మండలానికి ఆదర్శంగా నిలవడంతో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటూరిజం డైరెక్టర్ సాయి కిశోర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, తహసీల్దార్ పీర్‌మున్నీ, ఎండీవో విజయారావు, సర్పంచ్ ఈశ్వరయ్యలు మండలంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. 1, 3 స్థానాలు వై.కోట గ్రామానికి చెందిన వ్యక్తులు కావడం విశేషం. మారుమూల ప్రాంతమైన వై.కోటలో విద్యార్థులు విద్యలో రాణించి గ్రామానికి, మండలానికి ఆదర్శంగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమని, విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించారు. విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించి విద్యకు పేదరికం అడ్డు రాదని చాటి చెప్పిన విద్యార్థులు వీరేనని జగనన్న ప్రభుత్వంలో చదువుకున్న వారందరికి సమాన హక్కులు కల్పించి అమ్మఒడి, అనేక సంక్షేమ పథకాలు అందేలా చూడడంతో పాటు విద్యకు ఏ లోటు లేకుండా కార్పొరేట్ సంస్థలను, పాఠశాలలను తలదన్నే రీతిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించిన సీఎం జగన్‌కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోట, మంగంపేట, ముక్కవారిపల్లె, ఓబులవారిపల్లె, పెద్దఓరంపాడు తదితర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# వీరగాయత్రి మల్టీ స్పెషాలిటీ నూతన ఆస్పత్రి భవనం ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న వైద్యులు వీర ప్రసాద్ రెడ్డి, సుమిత్రలు, వీర గాయత్రి హాస్పిటల్ వైద్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే,

**ప్రొద్దుటూరు అర్బన్ మే 7, ప్రభాతవార్త**

పట్టణంలోని గాంధీ రోడ్డు సమీపంలో స్థానిక అభ్యాస్ కళాశాల ప్రక్కన వీర గాయత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వనిపెంట వీర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ కందుల సుమిత్రలు మాట్లాడుతూ గత పది సంవత్సరములుగా ప్రొద్దు టూరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ, క్రిమిలేటర్ కేర్ వైద్య సేవలను అందిస్తున్నామని, వీర గాయత్రి హాస్పిటల్‌ను మరిన్ని మెరుగైన సేవలు అందించుటకు అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పురిటి పిల్లలకు నెలలు నిండక ముందే పుట్టిన బిడ్డలకు అత్యాధునిక చికిత్సకు ఇంటెన్స్ కేర్ యూనిట్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర డెలివరీ కేసులు అన్నివేళలా చూడబడునని, అత్యాధునిక లేపరోస్కోపిక్ మరియు స్కానింగ్ సౌకర్యాలు, సంతానం లేని వారికి పీసీఓడీ సమస్యలకు తగిన చికిత్స ఐవిఎఫ్, ఐయుఐ చికిత్స ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వీర గాయత్రి హాస్పిటల్ నందు గత కొన్ని సంవత్సరాలుగా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలకు ప్రత్యేక చికిత్స అందిస్తూ పెద్ద పెద్ద నగరాల ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజ రెడ్డి, వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, పోలీస్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, వైసిపి అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్ పట్టణంలోని ప్రముఖ వైద్యులు, మిత్రులు, బంధువులు హాజరయ్యారు.

# ఘనంగా శ్రీ పాలేరమ్మ తల్లి జాతర

**రామాపురం, మే 7ప్రభాతవార్త:**



మండలంలోని కుమ్మర పల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీ పాలేరమ్మ తల్లి 18వ వార్షికోత్సవ జాతర శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజులు పాటు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాతరకు గ్రామంలోని వారు, చుట్టుపక్కల మండలం ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారికి మొక్కుబడి ఉన్నవారు ముక్కుబడి చెల్లించుకున్నారు. ఉదయం నుంచి మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం, శనివారం రాత్రి అరికథలు, భజనలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చికిత్స కోసం వెళ్తూ వ్యక్తి మృతి

**రామాపురం, మే 7ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కలకడ మండలం నడింపల్లికు చెందిన కె. రాజశేఖర్ (43) అనే వ్యక్తి ఆదివారం చికిత్స కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే రాజశేఖర్ కడప నుంచి రాయచోటికి స్కూటర్‌లో వెళ్తుండా మార్గమధ్యంలో రాగానే కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి టోల్‌గేట్ దగ్గరకు రాగానే అదుపు తప్పి బోల్తా పడింది. సంఘటనలో తీవ్రంగా గాయపడిన రాజశేఖర్‌ను చికిత్స కోసం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆదివారం మెరుగైన వైద్యం కోసం రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రి నుంచి తిరుపతి ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. మృతిన్ని శవ పరీక్ష కై రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శవ పరీక్ష అనంతరం తన భార్య కుటుంబ సభ్యులకు శవాన్ని అప్పగించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

# సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్

**వీరబల్లి, మే 7ప్రభాతవార్త:**



మండల స్థాయిలో వేసవి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైనది. ఈ టోర్నమెంట్‌ను రాజంపేట టీడీపీ నాయకుడు బత్యాల చెంగల్‌రాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా క్రికెట్ ఆటపై మక్కువ చూపుతుందన్నారు. మొదటి బహుమతి రూ.5000, సెకండ్ ప్రైజ్ రూ.30000 అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కొల్లి వెంకటరమణ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రాయ వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ సర్పంచ్ కొల్లి రవినాయుడు, వీఆర్డీ ఎం. సురేందర్‌రెడ్డి, బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు గురిగింజకుంట శివప్రసాద్‌నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొండా శ్రీనివాస్, రామచంద్ర ఈడిగపల్లి, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు రమణ, కామిని సురేష్, శివశంకర్‌నాయుడు, ఎం.టి.నాగార్జున, మండల తెలుగుయువత అధ్యక్షుడు రాయవెంకటరమణ, ముక్కంటి హరి, నగేష్, వెంకటరమణ, చెన్నూరు పవన్, వీరాంజి, లోహిత్, తోటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మండెం లక్ష్మీ నరసింహుని కళ్యాణం



**చిన్నమండెం, మే 7ప్రభాతవార్త:**

మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లె సమీపంలో మాండవ్య నది వద్దన వెలసిన మహిమాన్యుతుడు మండెం రాయుడుగా పిలుసుకొనే లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం ఆదివారం నిర్వాహకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు వీక్షిసుండగా స్వామివారికి వేదపండితుల మంత్రోత్సవాల మధ్య కళ్యాణం నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలదరి ని చల్లంగాచూడు స్వామి అంటూ మొక్కుకొన్నారు. అనంతరం అర్చకులు తీర్థప్ర సాదాలు అందజేసి అన్నదానం చేశారు. మండల వాసులే కాక సమీప మండలాల నుండి వచ్చిన భక్తులు పాల్గొని తరించారు.

# అంగన్వాడి ఆయాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పుల్లంపేట, మే 7 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలంలో అంగన్వాడి ఆయాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఆ శాఖ రైల్వేకోడూరు అధికారులు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటనలో కోరారు. పుల్లంపేట మండలంలోని పాపక్కగారిపల్లె, దేవసముద్రం అంగన్వాడి సెంటర్‌లో ఆయాల నియామకం కొరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. దేవసముద్రం ఒసికి కేటాయించగా, పాపక్కగారిపల్లె సెంటర్‌లో ఎస్‌సికి కేటాయిస్తూ వారి దరఖాస్తులను ఆహ్వానించారు. 7వ తరగతి పాసైన మహిళలు ఆయా పోస్టులకు అర్హులని అందులో వివరించారు. ఈ నెల 11 లోపుల దరఖాస్తులను ఇచ్చి రసీదు పొందాలని అందులో పేర్కొన్నారు.

